పల్లె దవాఖాన, ఎరువుల గోడౌన్‌ల ఆకస్మిక తనిఖీ 4





ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం। 20। ఆగస్టు। 2025 । పేజీలు 4


# 16 గేట్ల ఎత్తివేత

**80వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో**

**88వేలు ఔట్ ఫ్లో**

**36 ఏళ్ల తరువాత తెరిచిన గేట్లు**



నిజాంసాగర్ ప్రజా జ్యోతి ఆగస్టు 19. నిజాంసాగర్ మండలంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయితో కలిసి కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పర్యటించారు. నిజాంసాగర్ ప్రాజెక్టును ప్రాజెక్టు నీటి విడుదలను, ప్రాజెక్టు వద్ద, గోల్ బంగ్లా వద్ద జరుగుతున్న టూరిజం పనులను పరిశీలించారు. నిజాంసాగర్ ప్రాజెక్టు ఆరేపల్లి శివారులో గల 20 వరద గేట్లను గత 36 సంవత్సరాల కిందట ఎత్తి మళ్లీ ఇప్పుడు ఎత్తడంతో ఆ గేట్ల నుండి జాలువాడుతున్న నీటిని తిలకిస్తున్నారు. ప్రాజెక్టు ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో మరియు ప్రాజెక్టులో ప్రస్తుతం నీటి నిల్వను ప్రాజెక్టు అధికారి సిఈ శ్రీనివాస్ ను అడిగి తెలుసుకున్నారు. ఎగువ ప్రాంతాల నుండి భారీగా వరద వచ్చి  చేరుతున్నందున ప్రాజెక్టు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాజెక్టు వివరాలు నిజాంసాగర్ ప్రాజెక్టులోకి భారీగా వరద వచ్చి చేరుతుంది . మంగళవారం సాయంత్రం 6 గంటలకు 80వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైనట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రాజెక్టు 16 గేట్లను ఎత్తి 88వేల క్యూసెక్కుల నీటిని మంజీరా నదిలోకి విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ 17.802 టీఎంసీలు కాగా ప్రస్తుతం 15.902 టీఎంసీలకు చేరింది. పకృతి నడుమ ప్రాజెక్టు గీత నుండి జాలు వాడుతున్న నీటిని తిలకించేందుకు వివిధ మండలాల నుండి పర్యటకులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఈ సోలేమన్, మండల ప్రత్యేక అధికారి ప్రమీల, ఎమ్మార్వో బిక్షపతి, ఎంపీడీవో గంగాధర్, ఏవో అమర్ ప్రసాద్, ప్రాజెక్టు ఏఈఈ సాకేత్, శివప్రసాద్, అక్షయ్, నాయకుల తదితరులు పాల్గొన్నారు.




3 హత్య కేసులో ఒకరికి యావజ్జీవం





ఆశా వర్కర్ల నిరసన 3



తుంకిపల్లిలో పర్యటించిన సబ్ కలెక్టర్ 2




## గణపతి ప్రతిమ తరలిస్తుండగా విషాదం

**కరెంట్ షాకుతో ఒకరు మృతి**

**-మరొకరికి తీవ్రగాయాలు**

**-కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలంలో ఘటన**



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 19.(ప్రజాజ్యోతి) గణపతి విగ్రహం తరలిస్తుండగా  కామారెడ్డి సిరిసిల్ల రహదారిపై 11కేవీ విద్యుత్ వైర్లు తగిలి కరెంట్ షాక్ తో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన లక్ష్మీనారాయణ (19) అక్కడికక్కడ మృతిచెందగా, సాయి (25) తీవ్ర గాయాలు కాగా వెంటనే అతనిని కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సిరిసిల్ల పట్టణంలోని విశ్వనాథ గణేష్ మండలి సభ్యులు ఆర్మూర్ మండలంలోని గణేష్ విగ్రహాన్ని కొనుగోలు చేసి అక్కడి నుంచి రాజన్న సిరిసిల్లకు   తరలి స్తుండగా పాల్వంచ మండలం ఆరేపల్లి గ్రామ స్టేజి వద్ద ఈ ప్రమాదం జరిగింది. విగ్రహం ఎత్తు ఎక్కువగా ఉండడం వల్ల వైరుకు తగిలి ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. షాక్ తగిలిన వెంటనే ఇద్దరు యువకులు అపస్మారక స్థితిలో పడిపోయారు. వారిని కాపాడడానికి స్థానికులు సిపిఆర్ చేసినా ఫలితం లేకపోయింది. మాచారెడ్డి ఎస్ఐ అనిల్ ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు.

## నీట్ లో  రామ్ తేజ్‌కు ఆలిండియా 511వ ర్యాంక్

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 19. (ప్రజాజ్యోతి) కామారెడ్డికి చెందిన జమాల్పూర్ రామ్ తేజ్ నీట్ పీజీ-2025లో ఆల్ ఇండియా 511వ ర్యాంక్ సాధించి ప్రతిభను చాటుకున్నాడు. పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో నివసిస్తున్న రామ్ తేజ్ తల్లిదండ్రులు జస్వంత్‌రావు, సుజాత ఇద్దరూ స్కూల్ అసిస్టెంట్లుగా సేవలందిస్తున్నారు. రామ్ తేజ్ సాధించిన ఈ విజయంపై అధ్యాపకులు, విద్యార్థులు, స్నేహితులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ విజయంతో కామారెడ్డి జిల్లా గర్వకారణంగా నిలిచింది.





## పంటపొలాల్లోకి దూసుకెళ్లిన బస్సు

**డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం**

గాంధారి, ఆగస్టు 19(ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని సీతాయిపల్లి గ్రామం వద్ద ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. అదృష్టవశాత్తూ, ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, బాన్సువాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సీతాయిపల్లి మీదుగా బాన్సువాడ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.వర్షాల కారణంగా రోడ్డుపై ఏర్పడిన గుంతలు, బురదతోపాటు బస్సు బేరింగ్ ఫెయిల్ కావడంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోయారు. దీంతో బస్సు అదుపుతప్పి పక్కనే ఉన్న పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. బస్సులో సుమారు 25 మంది ప్రయాణికులు ఉన్నప్పటికీ, డ్రైవర్ అప్రమత్తత వల్ల పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో కొద్దిమందికి స్వల్ప గాయాలు మాత్రమే అయ్యాయి. ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడటంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## భారీ వర్షాలు.. జాగ్రత్తలు తప్పనిసరి

**ఎస్. ఐ ఆంజనేయులు**



గాంధారి ఆగస్టు 19(ప్రజాజ్యోతి) గాంధారి మండలంలో వరుసగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రహదారులు, చెరువులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం స్థానిక ఎస్.ఐ ఆంజనేయులు వాహనదారులు, రైతులకు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత రహదారులు, నీరు నిల్వ, గుంతలు ఉండటంతో వాహనదారులు చాలా జాగ్రత్తగా ప్రయాణించాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో అజాగ్రత్తగా వాహనాలు నడపకూడదని తెలిపారు. హెల్మెట్‌లు ధరించడం, హెడ్లైట్స్ వాడటం తప్పనిసరిగా పాటించాలన్నారు. వర్షకాలంలో వాహనాలను వేగంగా నడపడం ప్రాణాలకు ముప్పు కలిగిస్తుందని హెచ్చరించారు.పంట పొలాలలో నీరు నిల్వ ఉండే అవకాశాలు ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ తీగలు కూలిపోవచ్చని, అలాంటి ప్రదేశాలకు ఎవ్వరూ వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. అలాగే చెరువులు, వాగులు ఉప్పొంగే అవకాశం ఉన్నందున వాటిని దాటే ప్రయత్నం చేయకూడదని తెలిపారు.అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు గ్రామస్థులు వెంటనే పోలీసులకు, 108 అంబులెన్స్ సేవలకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల భద్రతే తమ ప్రధాన కర్తవ్యం అని, అందరూ సహకరించాలని ఎస్.ఐ ఆంజనేయులు కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

**ఎంపీడీవో నాగేశ్వర్**

రామారెడ్డి ఆగస్టు 19 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల పరిధిలోని గిద్ద గ్రామంలో మంగళవారం మండల ప్రత్యేక అధికారి భాస్కరన్, ఎంపీడీవో కే. నాగేశ్వర్, ఎంపీ ఓ.తిరుపతి, శ్రీకాంత్ తదితరులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి ఇందిరమ్మ ఇళ్ళను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.



# ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి కలెక్టర్ చొరవ



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 19. (ప్రజాజ్యోతి). నిజాంసాగర్ మండలం అచ్చంపేట ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి పథకంలో భాగంగా మంజూరైన అదనపు తరగతుల యొక్క నిర్మాణం స్లాబ్ వరకు పూర్తి అయి అసంపూర్తిగా ఉండడంతో, 105 మంది విద్యార్థులు ఆరు బయట కూర్చొని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా కలెక్టర్ దృష్టి కి రావడం జరిగింది. దీంతో జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థుల అవసరం దృష్ట్యా కనీసం 2 తరగతులు పూర్తి చేయడానికి రూ. నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అలాగే రెండు తరగతి గదులను విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా నాణ్యతతో వేగంగా నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చే చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి రాజు ను ఆదేశించారు.

## ఇద్దరు నిందితులకు 9 నెలల జైలు శిక్ష

**కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర..**



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 19. (ప్రజాజ్యోతి) బైక్ దొంగతనం చేసిన ఇద్దరి నిందితులకు 9 నెలల జైలు శిక్షతో పాటు వేయి రూపాయల జరిమానా విధించినట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, మంగళవారం తెలిపారు. ఈనెల 11న మత్తుల హరికృష్ణ దేశవరం పల్నాడు జిల్లా ఆంధ్ర ప్రదేశ్కు చెందిన ఎల్లారెడ్డి పెద్ద చెరువు కట్ట నిర్మాణం కోసం మేస్త్రిగా పనిచేస్తూ సమయంలో నిందితులు ఇద్దరు సిబి యూనికాన్ మోటర్ సైకిల్ ఏపీ 28 బిపి 5472 బైకును దొంగిలించినట్లు తెలిపారు. ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరిశోధనలో భాగంగా కాలనీవాసులను విచారించగా ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో చుట్టుపక్కల ఉన్న అన్ని సీసీ కెమెరాలను పరిశీలించగా వచ్చిన ఆధారాల ద్వారా మరియు పాత నేరస్తుల కదలికల ద్వారా ఎర్ర అశోక్, దొడ్ల గోపాల్, పోచయ్య, అనే వ్యక్తులు నేరస్తులుగా గుర్తించి అరెస్టు చేయడం జరిగింది. నేరస్తులను కోర్టులో హాజరపరచగా కేసులో సాక్షులను విచారించి సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడంతో ఎల్లారెడ్డి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం. సుష్మ నిందితులకు 9 నెలల జైలు శిక్షతో పాటు 1000 రూపాయల జరిమానా విధించారు.నిందితులను గుర్తించినందుకు పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఆశలకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి



ఎల్లారెడ్డి ఆగస్టు- 19(ప్రజా జ్యోతి) క్షేత్రస్థాయిలో ప్రజారోగ్యం కోసం పాటుపడుతున్న ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని ఆశ వర్కర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని మాత్తమల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ శరత్ కుమార్ కు ఆశాకార్యకర్తలు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు మంజుల మాట్లాడుతూ.. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గతంలో రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజులు ఆశ వర్కర్లు నిరవధిక సమ్మె నిర్వహించారన్నారు. ఆ సందర్భంగా అప్పటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఇప్పటి అధికార పార్టీ అయినటువంటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే ఆశాలటెంట్లలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లించాలని, ఆశలకు మట్టి ఖర్చులు రూ.50 వేలు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని, సీనియర్ ఆశా వర్కర్లకు ఏఎన్ఎం ట్రైనింగ్ ఇచ్చి ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన ఆశాలకు రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, పీఎఫ్, ఈఎసఐ ప్రమాద బీమా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ముని కార్యక్రమంలో లావణ్య సవిత, సంధ్య, విజయ, స్వరూప, అంజమని తదితరులు పాల్గొన్నారు.

## కాలభైరవ ఆలయంలో ప్రత్యేక పూజలు





రామారెడ్డి ఆగస్టు 19 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసన్న పల్లి, రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ కాలభైరవ స్వామి వారికి మంగళవారం శ్రావణ మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొలిచిన వారికి కొంగు బంగారం గా , భయభ్రాంతులను ప్రారదోలే శక్తి స్వరూపుడు శ్రీ కాలభైరవ స్వామి అని భక్తుల నమ్మకం, శ్రావణమాసం సందర్భంగా భక్తుల కు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ , ఈవో ప్రభు గుప్తా, అసిస్టెంట్ లక్మన్, సహాయకులు నాగరాజు,భారత్, ఆలయ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## తుంకిపల్లిలో పర్యటించిన సబ్ కలెక్టర్



నిజాంసాగర్ ప్రజా జ్యోతి ఆగస్టు 19. మమ్మద్ నగర్ మండలంలోని తుంకిపల్లి గ్రామాన్ని మంగళవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పర్యటించారు. కొట్టుకుపోయిన రోడ్లను, కట్టలను, లోతట్టు కాలనీలను, వరద ముంపుకు గురైన ఇండ్లను ఆమె పరిశీలించారు. జలదిగ్బంధనంలో తీవ్ర అవస్థలు పడి పునరావసతిలోకి తరలించిన వరద బాధితులను ఆమె పరామర్శించారు. ప్రజలు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అండంగా ఉంటుందని, భారీగా వర్షాలు కురుస్తున్నందున వాగులు వంకలు ఉధృతంగా ప్రవేశిస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్, రెవెన్యూ అధికారులకు ఫోన్ చేసి సహాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి సావాయిసింగ్, ఎంపీడీవో అనిత, డిటి కాంతి, ఎమ్మార్వై పండరి, జూనియర్ అసిస్టెంట్ మచ్చేందర్, నాయకులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 19.(ప్రజాజ్యోతి) 29-9-2024 నాడు గోనే బాబయ్య తండ్రి సాయిలు బిచ్కుంద గ్రామానికి చెందిన వ్యక్తి అతను మరియు అతని బార్య రోజువారీ పనులకు వెళ్ళగా తన తల్లి అయిన గోనేకాశవ్వ (58) ఇంట్లో ఒక్కతే ఉండేది అని అయితే రోజు మాదిరిగానే తేదీ 29.9.2024 న ఇంట్లో తన తల్లి ఒక్కతే ఉండగా గుడి లింగం పండరి తండ్రి సాయిలు అనే బిచ్కుంద గ్రామానికి చెందిన వ్యక్తి రోకలి కర్ర పట్టుకొని వారి ఇంటి వద్ద నుండి వేగంగా పరుగెత్తడాన్ని గమనించిన ఇంటి చుట్టుపక్కవారు వెళ్లి చూడగా తల్లి గోనే కాశవ్వ రక్తపు మడుగులో పడి చనిపోయి ఉన్నది. అని తెలిపారు వెంటనే ఫిర్యాది ఇంటికి వచ్చి చూసి నిర్ధారించుకొని తన తల్లిని హత్య చేసి ఆమె మెడలో మరియు చెవికి గల బంగారు ఆభరణాలు దొంగిలించినాడని ఫిర్యాదు చేయగా ఆభరణాల కొరకు హత్య కేసు గా నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగింది.పరిశోధనలో భాగంగా పిర్యాది ఇంటివారిని చుట్టుపక్కల వారిని విచారించి, సరియగు సాక్షాలను సేకరించి నేరస్తుడు అయిన గుడి లింగం పండరి తండ్రి సాయిలు అనే బిచ్కుంద గ్రామస్తుడిని అరెస్టు చేయడం తదుపరి కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది.కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని సెకండ్ అడిషనల్ డిస్టిక్ సెషన్స్ (ఎస్సీ, ఎస్టీ కోర్టు-నిజామాబాద్) న్యాయమూర్తి టి. శ్రీనివాస్ నిందితునికి జీవిత ఖైదు మరియు నాలుగు వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది.పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ బి. వసంత్, ఈ కేసును సరియగు పద్దతిలో విచారణ చేసిన అప్పటి బాన్స్ వాడ డిఎస్పి సత్యనారాయణ, బిచ్కుంద యస్ఐ ఎ. మోహన్ రెడ్డి, ప్రస్తుత బాన్స్ వాడ డిఎస్పి విట్టల్ రెడ్డి , కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై డి. రాజేశ్వర్,కె. శ్రీనివాస్ కానిస్టేబుల్. సీడీవో విక్రంరెడ్డి లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.



## ఆశా వర్కర్ల నిరసన

నాగిరెడ్డిపేట్,ఆగష్టు19(ప్రజాజ్యోతి): తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నాగిరెడ్డిపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్లు నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ కనీస వేతనం నెలకు రూ.18 వేలు, జులై, ఆగస్టు నెలల వేతనాలు ఇవ్వాలని కోరారు. 2021లో జులై నుంచి డిసెంబర్ వరకు పీఆర్సీ ఎరియర్స్, ప్రసూతి సెలవులు ఇవ్వాలని పేర్కొన్నారు.ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గతంలో రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజులు ఆశ వర్కర్లు నిరవధిక సమ్మె నిర్వహించారన్నారు. ఆ సందర్భంగా అప్పటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఇప్పటి అధికార పార్టీ అయినటువంటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే ఆశాలటెంట్లలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లించాలని,విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన ఆశాలకు రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, పీఎఫ్,ఈఎసఐ ప్రమాద బీమా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు .అనంతరం వైద్యాధికారి సృజన్ కు వినతి పత్రం అందజేశారు.

## గడువు దాటిన అధికారులు సమాచారం ఇవ్వలేదు



బిక్కనూరు ఆగస్టు 19 (ప్రజా జ్యోతి) : భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన సమాచార హక్కు రక్షణ చట్టం కామారెడ్డి జిల్లా ప్రతినిధి గంగుల రవీందర్ మాట్లాడుతూ..సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని 30 రోజుల్లోగా ఇవ్వాలని ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో నేడు ఆర్టిఐ పిటిషన్ దాఖలు చేసినట్టు ఆయన చెప్పాడు.గడువు దాటిన అధికారులు ఇప్పటివరకు సమాచారం ఇవ్వకపోవడం సరికాదన్నారు.సహచట్టం ద్వారా కోరిన సమాచారాన్ని నేరుగా దరఖాస్తుదారులకు అందజేయాలి అని ఈ సందర్భంగా కోరారు.మే 31న సమాచార హక్కు చట్టం పిటిషన్ దాఖలు చేస్తే ఇప్పటివరకు సమాచారం ఇవ్వలేదు అని తెలిపారు.

## ఆరోగ్య కార్యకర్తల ఇంటింటి సర్వే



బిక్కనూరు 19 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ యమీమా ఆదేశాలతో..గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ కేసు ఉన్న ఇంటి పరిసరాలను మరియు చుట్టుపక్కల 50 ఇండ్లను లార్వా సర్వే మరియు ఫీవర్ సర్వే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తమ్ముడిని స్వదేశానికి తీసుకురావాలని సీఎం ప్రజావాణిలో వినతి

సిరికొండ ఆగస్టు 19 (ప్రజా జ్యోతి).. సిరికొండ మండలం చీమన్ పల్లి గ్రామానికి చెందిన సారంపల్లి ప్రసాద్ బహ్రెయ న్ దేశంలో భవనం పైనుంచి కిందప పడాడని, అతనిని స్వదేశానికి రప్పించాలని ఆయన సోదరి లత కోరారు. హైదరాబాద్ ప్రజాభవన్ లో నిర్వహించిన సీఎం ప్రజావాణిలో అర్జీని అందించారు. ఎన్నారై అడ్వైజర్ కమిటీ వైస్ చైర్మన్ మంద భీమిరెడ్డి ద్వారా ప్రభుత్వ ఖర్చులతో ఇండియాకు తీసుకురావడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే భూపతిరెడ్డి హామీ ఇచ్చారు.



## నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన ఏల్లారెడ్డి ఆర్డీవో

నాగిరెడ్డిపేట్,ఆగష్టు19(ప్రజాజ్యోతి): గత వారం రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నాగిరెడ్డిపేట్ మండలంలోని మంజీరా నది పరివాహక ప్రాంతంలో గల పంట పొలాలు నీట మునగడంతో మంగళవారం ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి నీట మునిగిన పంట పొలాలను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్బంగా వారు వెంకంపల్లి,బంజారా,నాగిరెడ్డిపేట్ చినూర్ వాడి గ్రామాల్లో పర్యటించి స్థానిక రైతులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.వారు మాట్లాడుతూ ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలతో సింగూర్ ప్రాజెక్టు నుండి సుమారు 85 వేల క్యూసెక్కుల వరద నీరు నిజాంసాగర్ ప్రాజెక్ట్ లోకి వచ్చి చేరుతుండడంతో మంజీరా నది ఇసుక మెట్టలతో నిండుకొని ఉండడంతో వరద నీరు నదిలో కాకుండా పంట పొలాల్లో ప్రవహిస్తూ జలాశయంలోకి వస్తుందని,దాంతో గత మూడు రోజులుగా పంట పొలాలు వరద నీటిలో ఉన్నాయని వారు తెలిపారు.నిజాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి నీటిని 13 గేట్ల ద్వారా సుమారు 50 వేల క్యూసెక్కుల వరదనీరు దిగువకు వదలడంతో పంట పొలాల్లో ఉన్న నీరు కొంత మేరకు తగ్గిందని పూర్తిగా పంటలు నీటి నుండి తేలడానికి సమయం పడుతుందని అన్నారు.మండలంలో సుమారు 12 వందల ఎకరాల పంట పొలాలు నీట మునిగి ఉన్నాయని,నీటి ప్రవాహం తగ్గితే వ్యవసాయ శాఖ ద్వారా నీట మునిగిన పంటలను సర్వే చేపట్టి ఎంత మేరకు పంట నష్టం వాటిల్లిందో నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి సమర్పిస్తామని వారు తెలిపారు.అలాగే మెట్లకుంట తండా గ్రామపంచాయితీ పరిధిలోని తాటి చెట్టుగడ్డ తాండ గ్రామానికి చెందిన సునీత నివాసపు పూరిగుడిసె వర్షానికి కూలడంతో ఇల్లు కూలిన బాధితులకు ప్రభుత్వం నుంచి వచ్చే నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.వారి వెంట తహశీల్దార్ శ్రీనివాస్ రావు,ఏడీఏ సుధామాధురి,వ్యవసాయ శాఖ అధికారి సాయికిరణ్,ఆర్ఐ మహమ్మద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, నాయకులు రాంచంద్ర రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కిష్టయ్య,విక్రాంత్ రెడ్డి,సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డులలో సమస్యలు పరిష్కరించాలని వినతి



ఎడపల్లి ఆగస్టు 19(ప్రజాజ్యోతి) గత కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లు గుంతలమయమై, డ్రైనేజీలు పుడుకుపోయి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని బి ఆర్ ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని 38వార్డు లలో ఉన్న రోడ్లు డ్రైనేజీ మరియు శానిటేషన్ విషయంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని వెంటనే పరిష్కరించాలని కోరుతూ బి ఆర్ ఎస్ నాయకులు మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెరక రామకృష్ణ, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బోధన్,బి ఆర్ ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు నాగుల రవిశంకర్ గౌడ్,శంకర్,అబ్దుల్ రహీం అత్తారి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సత్రం అభివృద్ధికి విరాళం

**సత్రం చైర్మన్ గంజి సతీష్ గుప్తా**



రామారెడ్డి ఆగస్టు 19 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని శ్రీ కాలభైరవ స్వామి పరిధిలో ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం కు అభివృద్ధిలో భాగంగా భక్తుల సౌకర్యార్థం హ్యాండ్ వాష్ కొరకు మునిగాల భారతమ్మ వెంకయ్య, సిద్ధంశెట్టి సుజాత రమణ, గజవాడ మంజుల శ్రీనివాస్, నూతన హ్యాండ్ వాష్ నిర్మాణం కొరకు సహకరించినందుకు ఆర్యవైశ్య సత్రం చైర్మన్ గంజి సతీష్ గుప్తా, కార్యవర్గ సభ్యులు వారికి ఘనంగా సన్మానం చేసి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పడిగల శ్రీనివాస్, బొమ్మరిల్లు శ్రీనివాస్, తమ్మి శ్రీనివాస్, గోవింద్ భాస్కర్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహాల ఏర్పాటు అనుమతుల కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేయాలి

**బాన్సువాడ టౌన్ సిఐ యం అశోక్**



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 19. గణేష్ మండపాల నిర్వాహకులు విగ్రహాల ఏర్పాటు అనుమతుల కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేయాలని బాన్సువాడ పట్టణ సీఐ ఎం అశోక్ తెలిపారు విగ్రహాల ఏర్పాటులో నియమ నిబంధనలు పాటించి తమ వంతు సహకారం అందించాలని కోరారు. విగ్రహాల ఏర్పాటు అనుమతుల కోసం దరఖాస్తు చేసిన అనంతరం సదరు విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం జరుగుతుందని చెప్పారు ఆన్లైన్ లో దరఖాస్తు చేయకపోయినట్లయితే నిమజ్జనం సందర్భంలో ఇబ్బందులు ఏర్పడతాయని తెలిపారు విగ్రహాల ఏర్పాటు సందర్భంలో అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు శాంతియుత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలను కొనసాగించేందుకు పోలీస్ శాఖ ప్రతిష్ట చర్యలు తీసుకుంటుందని చెప్పారు .దరఖాస్తు చేసే సందర్భంలో ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే అందుబాటులో ఉండే పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పల్లె దవాఖాన, ఎరువుల గోడౌన్‌ల ఆకస్మిక తనిఖీ

ఎడపల్లి ఆగస్టు 19(ప్రజాజ్యోతి) ఎడపల్లి మండలం జైతాపూర్, తానాకలాన్ గ్రామాలలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జైతాపూర్ గ్రామంలోని పల్లె దవాఖానాను సందర్శించిన కలెక్టర్, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రూర్బన్ పథకం కింద నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన భవనానికి విద్యుత్ వసతి లేకపోవడాన్ని గమనించి, తక్షణమే విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. రూ. లక్షల నిధులు వెచ్చించి నిర్మించిన భవనాలకు చిన్నచిన్న సదుపాయాలు కల్పించే విషయంలో తాత్సారం చేయడం వల్ల అసౌకర్యం ఏర్పడుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని ప్రభుత్వ నూతన భవనాలకు పూర్తి స్థాయిలో వసతులు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ జరపాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ తానాకలాన్ గ్రామంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేశారు. గిడ్డంగిలో నిలువ ఉన్న ఎరువులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత ఖరీఫ్ తరహాలోనే వచ్చే యాసంగి సీజన్ కు సంబంధించి కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు పంపిణీ జరిగేలా ఇప్పటినుండే ప్రణాళికాబద్దంగా వ్యవహరించాలని నిర్వాహకులకు సూచించారు. ఒకవేళ పట్టా పాస్ పుస్తకాలు లేని రైతులు ఎవరైనా పంటలు సాగు చేస్తుంటే, వారికి కూడా ఎరువులు పంపిణీ చేయాలని ఆదేశించారు. అయితే, వారు పంటలు వేశారా లేదా అన్నది పక్కాగా నిర్ధారించుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా యూరియా, ఇతర ఎరువుల కొరత లేదని, రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.






## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

### - నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్

మాక్లూర్ ఆగస్టు 19 ( ప్రజా జ్యోతి) రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో మంగళవారం జరిగిన శాంతి కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ విభాగానికి ఎల్లవేళలా సహకరించాలని ఆయన సూచించారు. అలాగే విగ్రహాల నిమర్జనం సందర్భంగా తీసుకునే జాగ్రత్త,భద్రత చర్యలు ట్రాఫిక్ నియంత్రణ వాటి అంశాలపై గణేష్ మండల నిర్వహణకు ఆయన అవగాహన కల్పించారు. గణేష్ మండపాల ని ర్వాహకులు విగ్రహాల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రాజశేఖర్, తహసిల్దార్ శేఖర్, ఎంపీడీవో బ్రహ్మానందం, మండపాల నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### త్రివేణి సంగమంను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్

రెంజల్, ఆగస్టు 19(ప్రజాజ్యోతి ): గత మూడు రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాల వల్ల కందకుర్తి త్రివేణి సంగమం నిండుకుండలా దర్శనమిస్తుందని మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్ తెలియజేశారు. అనంతరం గోదావరి నది పరివాహక ప్రాంతంలో గల నీట మునిగినటువంటి పంటలను పరిశీలించి పంట నష్టం పై రైతులతో ముచ్చటించారు. ప్రభుత్వం ప్రజలకు రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని ఈ సమస్యను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తాని రైతులెవ్వరు అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. ప్రజలు ఎవరు వరదల బారిన పడకుండా స్వీయ నియంత్రణ పాటించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా యువకులు చెరువులు,వాగులు, వంకలు, భారీగా నీటి ప్రవాహం గల ప్రదేశాలకు వెళ్లి సెల్ఫీల మోజులో పడి ప్రాణాల మీదకి తెచ్చుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నాగభూషణ్ రెడ్డి, సురేందర్ గౌడ్, ధనుంజయ్,సాయిబాబా గౌడ్, రాములు,అంజయ్య, నితిన్, రవి, నర్సన్న,కలీం బేగ్, వేణు,ఉబెద్, అబ్జాల్, పంచాయితీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.






## దొంగతనం జరిగిన ఏటీఎం సెంటర్ ను పరిశీలించిన సిపి

సిరికొండ ఆగస్టు 19 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ చంద్రశేఖర్ కాలనీలో మంగళవారంతెల్లవారుజామున టౌన్ 3 పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రశేఖర్ కాలనీలో ఎస్ బి ఐ బ్యాంక్ ఏటీఎం లో గుర్తు తెలియని నేరస్తులు గ్యాస్ కట్టర్ తో ఏటీఎంలో ప్రవేశించి దొంగతనం కొరకు ప్రయత్నం చేయగా అలర్ట్ మెసేజ్ అందుకున్న టౌన్ 3 పోలీసులు సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకోగా వారు ఈకో వ్యాన్లో పారిపోయి పాల్దా గ్రామ శివారులో వ్యాన్ వదిలేసి పారిపోయారు. సంఘటన జరిగిన ఏటీఎం సెంటర్ ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీపి. సాయి చైతన్య, ఐపిఎస్. సందర్శించి , నేరం జరిగిన విధానాన్ని పరిశీలించి ఎస్సై హరిబాబు, సిఐ శ్రీనివాస్ రాజు లకు సూచనలు ఇచ్చి వీలైనంతవరకు త్వరగా నేరస్తులను పట్టుకోవాలి అని ఆదేశించారు. క్లూస్ టీం , సిసిఎస్ టీం అధికారులకు కేసు పరిశోధనకు సంబంధించి తగు ఆదేశాలు జారీ చేసినారు.